పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనప్ప దంపతులు

ముగిసిన యాగం

సిర్పూర్(టీ), నవంబర్ 2 : మండలకేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో యాగ సంకల్పకర్త హేమలత, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లోక సంరక్షణార్థం, విశ్వకల్యాణం కోసం వేద పండితులతో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న త్రికుండాత్మక రాజశ్యామల మహాయాగం గురువారం వైభవంగా ముగిసింది. మూడో రోజు ఉదయం 8 గంటల నుం చి ప్రాతసూక్త పఠనం, స్థాపితా దేవత పూజలు, రుద్రహోమం శ్రీ రాజశ్యామల మూలమంత్ర హవనము, శాంతి హోమం, బలి ప్రదానం చేశారు. ఆనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో యాగాన్ని పూర్తి చేశారు. అనంతరం పండిత ఆశీర్వచనం, పండిత సత్కారం, యాగానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. రాజశ్యామల మహాయాగం అనంతరం భక్తులందరికీ అన్నదానం చేశారు.

యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

పూర్ణాహుతి కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే కోనప్ప దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఈర్త సత్యనారయణ, ఉప సర్పంచ్ తోట మహేశ్, బీఆర్ఎస్ నాయకులు తంగడిపల్లి సంతోష్, బొమ్మన శ్రీనివాస్, పైడి శ్రీకాంత్, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

అంబులెన్స్‌లో తల్లీబిడ్డలు

దహెగాం,అక్టోబర్ 2: మండలంలోని చంద్రపల్లి గ్రామానికి చెందిన కొడిపె రాణి 108 అంబులెన్స్‌లో ప్రసవించి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. గురువారం ఉదయం రాణికి పురుటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ అక్కడికి చేరుకొని దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాణిని తీసుకు వచ్చింది. అక్కడి వైద్యుల సూచన మేరకు బెల్లంపల్లికి తరలిస్తుండగా అంబులెన్స్‌లోనే ప్రసవించింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. కాగా అంబులెన్స్ ఈ ఎంటీ బుర్రి సుధాకర్, పైలెట్ బీ శ్రావణ్ ఉన్నారు.

కాగజ్‌నగర్ పట్టణంలో చోరీ

కాగజ్‌నగర్, నవంబర్ 2: పట్టణంలోని శ్రీరాం నగర్‌కు చెందిన గంగిశెట్టి పోచయ్య ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగిందని కుటుంబీకులు, పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన పోచయ్య, రమాదేవి గత ఐదు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంటి తాళం, బీరువా పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. గురువారం కూతురు మాధవి, అల్లుడు వేణుగోపాల్ అటుగా వెళ్లగా ఇంటితాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనాన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. ఇంట్లో ఉన్న 2 గ్రాముల బంగారం, 15 తులాల వెండి కాయిన్స్, రూ. 5 వేలు, ఒక సెల్‌ఫోన్ దొంగలించినట్లు గుర్తించారు. అల్లుడు వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆదివాసీల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం

- సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప
- పార్టీలో చేరిన 400 మంది
- ఊరూరా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం

కౌటాల, నవంబర్ 2: ఆదివాసీల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని శివలింగపూర్, గుండాయిపేట, తాటినగర్, కన్నెపల్లి, సిర్పూర్(టి) మండలం శీలపెల్లి గ్రామాల్లో బీఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు 400 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మీ ఆశీర్వాదంతో గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, ఆశీర్వాదంతో తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తెలిపారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం, పోడు రైతులకోసం తన తమ్ముడు కోనేరు కృష్ణారావు జైలుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే కోనేరు

సిర్పూర్(టీ): ప్రచారం చేస్తున్న నాయకులు

కోనప్ప గుర్తు చేశారు. కాగజ్‌నగర్ మండలం సార్సాల గ్రామంలో పోడు రైతుల పక్షాన నిలబడ్డందుకు తన తమ్ముడిపై కేసులు పెట్టినట్లు ఆయన తెలిపారు. 2004లో గెలిచిన తరువాత ఆదివాసీలకు 2వేల ఇండ్లు ఇప్పించానని, ప్రస్తుతం 3వేల ఇండ్లు మంజూరైతే అందులో ఎస్టీలకే ఎక్కువ శాతం కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో ఆదివాసీల కోసం 2వేల ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. రెబ్బెన గ్రామంలో 130 పోడు పట్టాలు రాగా, అందులో 120 మంది ఆదివాసీలే ఉన్నారని, ఆడిపల్లిలో 73 మంది ఆదివాసీలకు పట్టాలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేసిన పనులను వివరించారు. ఎంపీపీలు విశ్వనాథ్, నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, ఆదివాసీ కొలావార్ మన్నెవార్ జిల్లా అధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారిపెల్లి పోశం, అధికార ప్రతినిధి మెర్పెల్లి సదాశివ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వసంత్ రావు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ను ప్రజలందరికీ వివరించారు. కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించి మండల అబివృద్ధిని చూడాలని వారు కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు వసంత్ రావు, సర్పంచ్ మౌనిష్, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు మధుకర్, మల్లేశ్, బాలాజీ, అశోక్, డబ్బా బాపు, ప్రభాకర్ గౌడ్, సత్తయ్య, తదితరులున్నారు..

కోనప్పను ఆశీర్వదించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

సిర్పూర్(టీ), నవంబర్ 2: సిర్పూర్(టీ) నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని చీలపల్లి గ్రామ సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని చీలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం గురువారం నిర్వహించారు. అదే విధంగా మండల బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పారిగాం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మారుమూల గ్రామాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, సోహేల్ అహ్మద్, బొమ్మన శ్రీనివాస్, ఈర్త సత్యనారయణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

పెంచికల్ పేట్,నవంబర్ 2: రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను మరోసారి గెలిపిస్తామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి అన్నారు. మండలంలోని గొంట్ల పేట, పోత పల్లి గ్రామాల్లో పలు గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కోనేరు కోనప్పను సిర్పూర్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సర్పం

పెంచికల్ పేట్: ప్రచారం చేస్తున్న నాయకులు

చులు జాజిమొగ్గ శ్రీనివాస్, దుర్గం రా జన్న, సంజీవ్, చంద్రమౌళి, ఎంపీటీసీ రాజన్న, మండల కో ఆప్షన్ సాజిత్, నాయకులు సముద్రాల రాజన్న, సిద్దయ్య దెబ్బటి మహేశ్, శ్రీనివాస్, సదాశివ్, బండు, వెంకటాచలం, ఎస్కే బాబు, దయాకర్ గౌడ్, సదాశివ్, ఇలియాస్, యువకు లు రాకేశ్, సురేశ్, తిరుపతి,అనిల్, మల్లయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆదరించండి

దహెగాం, నవంబర్ 2: కోనేరు కోనప్పను మరోసారి ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని రైతుబంధు మండల కన్వీనర్ కంభగౌని సంతోష్‌గౌడ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ చిచ్చాల పంచాయతీలో ఇటింటికీ వెళ్లి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ , అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కోనేరు ఫణి, దందె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటెయ్యాలె..

బెజ్జూర్, నవంబర్ 2: సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గెలుపు కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ ఓటర్లకు వివరించారు. అభివృద్ధి చేస్తున్న నాయకులను, ప్రభుత్వాన్ని దూరం చేసుకోవద్దని ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యేగా కోనప్పను గెలిపించేందుకు కారుగుర్తుకు ఓటెయ్యాలని నాయకులు ప్రజలను కోరారు. పదేళ్లుగా చేసిన అభివృద్ధిపై తెలియజేస్తూ కేసీఆర్ భరోసాతో ప్రజలకు జరుగనున్న మేలు గురించి వివరించారు. ప్రతి పక్ష నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని సూచించారు. రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొండ్ర జగ్గాగౌడ్, ఎంపీటీసీ గురిజాల వెంకన్న, నాహెర్ అలీ, జావీద్ అలీ ఖాన్, పుల్లూరి సతీశ్, నరేందర్ గౌడ్, షౌకత్ అలీ, జాహిద్ హుస్సేన్, ఈగ లక్ష్మీనారాయణ, రంగు సురేశ్ గౌడ్, అజీం తదితరులు పాల్గొన్నారు.

కాగజ్ నగర్‌లో..

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 2: కాగజ్‌నగర్ మండలంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే కోనప్పకు మద్దతుగా గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు చింతగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పార్టీ పథకాలు, మానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జిల్లా కో ఆప్షన్ సభ్యులు సిద్ధిఖీ, మండల కో ఆప్షన్ మోహబూబ్ ఖాన్, కలీం బేగ్, గోవిందుల రాజాన్న, వార్డు మొంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో..

చింతలమానేపల్లి, నవంబర్ 2: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు పార్టీ ప్రచారం మండలంలో జోరుగా కొసాగుతోంది. మండల కేంద్రంతో పాటు కర్జవెల్లి, బాలాజీ అనుకోడా, బాబాపూర్, రణవెల్లి, బాబాసాగర్, లంబాడిహెట్టి, బూరెపల్లి గ్రామాల్లో ఎంపీపీ డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: ప్రచారం చేస్తున్న ఎంపీపీ డుబ్బుల నానయ్య

దహెగాం: ప్రచారం చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం: ప్రచారం చేస్తున్న నాయకులు